ఆరు గ్యారెంటీలే గుదిబండలు!

- పథకాలు అమలుచేయలేక ఆగమాగం
- ప్రజల విశ్వాసం కోల్పోతున్న ప్రభుత్వం
- సీఎం సహా మంత్రుల మేకపోతు గాంభీర్యం
- కాంగ్రెస్‌పై క్షేత్రస్థాయిలో తీవ్ర వ్యతిరేకత

హైదరాబాద్, మే 10 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికలు అశనిపాతంలా మారనున్నాయా? అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలే ఆ పార్టీకి గుదిబండగా మారబోతున్నాయా? రాష్ట్రంలోని 17 పార్లమెంట్ స్థానాల్లో 12 తమకే వస్తాయని సీఎం రేవంత్‌రెడ్డి సహా మంత్రులు మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారా? అంటే.. అవుననే అంటున్నాయి క్షేత్రస్థాయి పరిస్థితులు. గత డిసెంబర్ 7న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 48 గంటల్లోనే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం హామీని అమలుచేసింది. మిగతా హామీలు అలాగే అమలవుతాయని భావించిన ప్రజలకు నిరాశే ఎదురైంది. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామన్న విశ్వాసాన్ని ప్రజల్లో కల్పించడంలో కాంగ్రెస్ నేతలు విఫలమయ్యారు. గృహజ్యోతి పథకంలో భాగంగా గత నెల నుంచి అమలుచేస్తున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు పథకంపై ప్రజల్లో కొంతమేర సానుకూల దృక్పథం ఏర్పడినప్పటికీ అది ఒక నెల ముచ్చటే అయింది. మొదటి నెల లబ్ధిదారులకు రెండో నెలలో ఉచిత బిల్లు రాకపోవడంతో విమర్శలు వ్యక్తమయ్యాయి. ఎన్నికల తర్వాత ఈ పథకాన్ని నిలిపివేయొచ్చని కొందరు అనుమానం వ్యక్తంచేస్తున్నారు.

ఇచ్చిన హామీలెన్ని.. అమలైనవెన్ని?

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఐదు గ్యారెంటీలను అమలు చేశామని సీఎం రేవంత్‌రెడ్డి సహా మంత్రులందరూ చెప్తున్నారు. బీఆర్ఎస్ మాత్రం ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చిందని విమర్శిస్తున్నది. 420 హామీలు ఇవేనంటూ రైతుభరోసా, యువవికాసం, మహిళా వికాసం, ఇందిరమ్మ ఇండ్లు తదితర గ్యారెంటీలకు సంబంధించి ఓ పుస్తకాన్ని ఇంటింటికీ పంపిణీ చేస్తున్నది. ప్రభుత్వం అమలుచేస్తున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలు సంపూర్ణంగా అమలవుతున్నాయనే చెప్పాలి. అదే సమయంలో రూ. 500కే సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు పథకాన్ని అమలు చేస్తున్నట్టు ప్రభుత్వం చెప్తున్నప్పటికీ అది పూర్తిస్థాయిలో అమలు కావడం లేదన్న విమర్శలున్నాయి. ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభిస్తున్నామని ప్రకటించినప్పటికీ ఇందులో ఎంతమంది లబ్ధిదారులు? ఏయే నియోజకవర్గాల్లో ఎంతమంది? అన్న వివరాలను వెల్లడించకపోవడం రాష్ట్ర సర్కారుపై విశ్వాసాన్ని మరింత సన్నగిల్లేలా చేస్తున్నదంటూ స్వయంగా కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయి క్యాడరే వాపోతున్నది.

సన్నగిల్లుతున్న విశ్వాసం

హామీలు అమలు చేయకపోవడంతో ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లిందన్న విషయాన్ని గ్రహించిన సీఎం రేవంత్‌రెడ్డి దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించినా అవి సత్ఫలితాలను ఇవ్వడం లేదు. నిన్నమొన్నటి వరకు పార్లమెంటు ఎన్నికలు తమ వంద రోజుల పాలనకు రెఫరెండం అన్న రేవంత్ ఇప్పుడా మాటే మాట్లాడడం లేదు. ఆగస్టు 15 నాటికి రూ. 2 లక్షల రుణమాఫీ చేసి తీరుతామని రేవంత్‌రెడ్డి చేస్తున్న ప్రమాణాలను రైతులు నమ్మడం లేదు. అసలు అది అమలయ్యే పరిస్థితి కనిపించడం లేదు. క్వింటాలుకు రూ. 500 బోనస్‌ను కూడా వచ్చే సీజన్ నుంచి అమలు చేస్తామని, సెప్టెంబర్ 17 నాటికి నిజాం షుగర్స్‌ను తెరిపిస్తామని ఎన్నికల్లో రేవంత్ చేస్తున్న ప్రమాణాలను కూడా ప్రజలు నమ్మే పరిస్థితి లేదు.

తెల్లరేషన్‌కార్డు మెలికతో

కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రకటించినప్పుడు పెట్టని షరతులను పథకాల అమలు సమయంలో విధించడం వల్ల ప్రజల్లో వ్యతిరేక పెల్లుబుకుతున్నది. 'మా ఓట్లు అవసరమైనప్పుడు ఏమీలేకున్నా అన్నీ ఇస్తామని చెప్పిన్రు. ఇప్పుడేమో తెల్లకారటు ఉన్నదా?' అడుగుతాన్రు. ఇదే ముచ్చట ముందు చెప్తే ఎట్లుండునో' అని జోగులాంబగద్వాల జిల్లాకు చెందిన నాగమ్మ అనే మహిళ ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు ప్రభుత్వం గతనెల నుంచి అమలు చేస్తున్న గృహజ్యోతి (200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకానికి) తెల్లరేషన్‌కార్డు ఉన్నా తమకు అమలు కావడం లేదని నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన యాదమ్మ అనే గృహిణి వాపోయారు. మాది నాగర్‌కర్నూల్ జిల్లా. మాకు కారటు (తెల్లరేషన్‌కార్డు) ఉన్నది. మేం ఉండేది హైదరాబాదుల. అందరు పెట్టినట్టే సర్కారుకు మేం దరఖాస్తుపెట్టుకున్నం. మాకైతే కరెంట్ మాఫీ కాలేదు. బిల్లు ఈడొచ్చింది (హైదరాబాద్). ఆడొచ్చింది' అని వాపోయారు. ఇచ్చుడు శాతగానప్పుడు ఎందుకు చెప్పాలె అని ఆగ్రహం వ్యక్తంచేశారు. కల్యాణలక్ష్మి పథకానికి రూ. లక్షతోపాటు తులం బంగారు ఇస్తామన్నరు. తులం మాట దేవుడెరుగు ఉన్న లక్ష కూడా ఇత్తలేరు అని పెద్దపల్లి జిల్లాకు చెందిన సరోజన ఆవేదన వ్యక్తంచేశారు.

నమ్మకం పోతున్నదా

కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తారో, లేదోననే అనుమానం సర్వత్రా వ్యక్తం అవుతున్నది. రేవంత్‌రెడ్డి మొదలు మంత్రులు చేస్తున్న వ్యాఖ్యలే అందుకు నిదర్శనమని ఉదహరిస్తున్నారు. రైతుభరోసా కింద రైతుబంధు పథకాన్ని రూ. 10వేల నుంచి రూ. 15వేలకు పెంచుతామని, ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీని చేస్తామని, క్వింటాలుకు రూ. 500 బోనస్ చెల్లిస్తామని అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రైతులకు హామీలు ఇచ్చింది. వాటి అమలు విషయంలో మాత్రం ప్రభుత్వం నుంచి వస్తున్న ప్రకటనలు గందరగోళానికి గురిచేస్తున్నాయని, ఫలితంగా లోక్‌సభ ఎన్నికల్లో రైతులు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా తీర్పు ఇచ్చే అవకాశాలు పెరిగేందుకు దోహదం చేస్తున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. 'రైతుబంధు లేకమునుపు షావుకారో (వడ్డీ వ్యాపారస్థులు), శేటో (అడ్తిదారు లేదా కమీషన్ ఏజెంట్) అప్పులిచ్చేది. వాళ్లదగ్గరే తెచ్చుకునేది. కానీ, ఇప్పుడు రైతుబంధు పడక మళ్లా వాళ్ల దగ్గరికే అప్పులకు పోతున్నం' అని ఆదిలాబాద్‌కు చెందిన ఆత్రం బాబురావు అనే రైతు పేర్కొన్నారు. వరంగల్ జిల్లా రైతు పోతరాజు సమ్మయ్య ఇదే అభిప్రాయాన్ని వెల్లడించారు. 'పెద్దా అంటే ఆశ ఉంట ది. కొద్దా అంటే భయం ఉంటది. ఆశపెట్టుడెందుకు. అక్కెర తీరంగనే అవుతల పడేసుడెందుకు. మేమేమన్నా బతిలాడినమా?' అని సూర్యాపేట జిల్లాకు చెందిన ఏకాంబ్రం అనే రైతు ప్రభుత్వాన్ని ప్రశ్నించాడు.

ప్రజాపాలనపై మిశ్రమ స్పందన

నిరుడు డిసెంబర్ 28 నుంచి ఈ ఏడాది జనవరి 6వ తేదీ వరకు ప్రజాపాలన పేరిట ప్రజల నుంచి వివిధ పథకాల లబ్ధిదారుల ఎంపిక విషయంపై ప్రభుత్వం తీసుకున్న దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన ప్రహసనంగా మారిందని క్షేత్రస్థాయి పరిస్థితులు స్పష్టం చేస్తున్నాయి. ప్రభుత్వం దగ్గర సమగ్రమైన వివరాలున్నా (తెల్లరేషన్‌కార్డు మొదలైన ఆధారాలను) ఆరు గ్యారెంటీల అమలు కోసం అనే పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం తమను మోసం చేసిందనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతున్నది. రాష్ట్రవ్యాప్తంగా ప్రజాపాలన పేరిట ప్రజల నుంచి 1.28 కోట్ల దరఖాస్తులను ప్రభుత్వం స్వీకరించింది. వీరిలో ఎవరెవరు ఏపథకానికి అర్హులు? వారికి ఎప్పటిలోగా ఏ పథకం అమలు అవుతుంది? అన్న స్పష్టమైన హామీని ప్రభుత్వం ఇవ్వకపోవడం అతిపెద్దలోటుగా ప్రజలు భావిస్తున్నారు. మొత్తంగా ప్రభుత్వానికి అన్ని వర్గాల నుంచి వ్యతిరేకతే ఎదురవుతున్నది. ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ. 5 లక్షల నుంచి రూ. 10లక్షలకు పెంచినా, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలు అవుతున్నా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు పథకం అమలు చేస్తున్నామని కాంగ్రెస్ ఎంత చెప్పుకోవాలని ప్రయత్నం చేస్తున్నా ప్రతికూల వాతావరణమే ఎదురవుతున్నదని, దీన్ని ఆ పార్టీ ఎలా అధిగమిస్తుంది అనేది ప్రశ్నార్థకమేనని రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు.

టీచర్ల ముఖ హాజరుకు బ్రేక్!

- ఫేషియల్ రికగ్నిషన్‌పై తాత్కాలికంగా వెనక్కి తగ్గిన సర్కారు
- లోక్‌సభ ఎన్నికల్లో కొంపముంచుతుందనే ఆందోళన
- యాప్‌లో స్టాఫ్ రిజిస్ట్రేషన్, అటెండెన్స్ ఆప్షన్ల తొలగింపు

హైదరాబాద్, మే 10 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలోని ప్రభుత్వ టీచర్లకు రేవంత్ సర్కారు భయపడిందా? ఎన్నికల ముందు టీచర్లతో ఎందుకు పెట్టుకోవడమని వెనక్కి తగ్గిందా? అంటే అవుననే సంకేతాలు వెలువడుతున్నాయి. టీచర్లకు అమలు చేయతలపెట్టిన ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్ (ఎఫ్ఆర్ఎస్)ను ఉపసంహరించుకోవడమే ఇందుకు తార్కాణంగా నిలుస్తున్నది. ప్రభుత్వ, జిల్లా పరిషత్తు టీచర్లకు అమలు చేయతలపెట్టిన ఎఫ్ఆర్ఎస్ హాజరుపై రేవంత్ సర్కారు వెనక్కి తగ్గింది. ఈ అంశంపై ప్రస్తుతానికి యూటర్న్ తీసుకొన్నది. ఈ నిర్ణయం తాజా లోక్‌సభ ఎన్నికల్లో తమ కొంపముంచుతుందన్న

ఆందోళనతో ఆగమేఘాల మీద ఎఫ్ఆర్ఎస్‌ను తాత్కాలికంగా నిలిపివేసింది. డీఎస్ఈ –ఎఫ్ఆర్ఎస్ యాప్‌లోని స్టాఫ్ రిజిస్ట్రేషన్, స్టాఫ్ అటెండెన్స్ ఆప్షన్లను తొలగించింది. సర్కారు స్కూళ్లల్లో పనిచేస్తున్న టీచర్లకు ఎఫ్ఆర్ఎస్‌ను అమలుచేసేందుకు విద్యాశాఖ సన్నాహకాలు ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇందులోభాగంగా డీఎస్ఈ – ఎఫ్ఆర్ఎస్ యాప్‌ను తీసుకొచ్చారు. అంతకు ముందే అన్ని స్కూళ్ల పర్యవేక్షణకు 19వేలకు పైగాట్యాబ్‌లను అందజేశారు. ఇటీవలే 4జీ జియో సిమ్‌లు స్కూళ్లకు అందజేశారు. గతంలో స్టూడెంట్ రిజిస్ట్రేషన్, స్టూడెంట్ అటెండెన్స్ అన్న ఆప్షన్స్ ఉండగా వీటికి తోడు ఆయా యాప్‌లో ఇటీవలే స్టాఫ్ రిజిస్ట్రేషన్, స్టాఫ్ అటెండెన్స్ అన్న రెండు ఆప్షన్స్ ఇచ్చారు. ఇదే అంశాన్ని 'నమస్తే తెలంగాణ' వెలుగులోకి తీసుకొచ్చింది. 'బడికి డుమ్మా కుదరదిక' శీర్షికతో కథనాన్ని ప్రచురించింది.

టీచర్ల నుంచి తీవ్ర వ్యతిరేకత

ఎఫ్ఆర్ఎస్ విధానాన్ని రాష్ట్రంలోని పలువురు టీచర్లు, కొన్ని ఉపాధ్యాయ సంఘాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. దీని అమలుపై బహిరంగంగా మండిపడ్డాయి. ఓటేసినందుకు మమ్మల్ని మోసం చేస్తారా? అంటూ రేవంత్ సర్కారు తీరును దుయ్యబట్టాయి. తాజా పార్లమెంట్ ఎన్నికల్లో తడాఖా చూపిస్తామని హెచ్చరించాయి. ఈ హాజరు విధానంపై పలు ఉపాధ్యాయ వాట్సాప్ గ్రూపుల్లో పెద్ద ఎత్తున చర్చ జరిగింది. ఈ చర్చ పెద్ద దుమారాన్ని రేపింది. ఈ నేపథ్యంలో' రేవంత్ సర్కారుపై టీచర్ల విముఖత' పేరుతో మరో కథనాన్ని నమస్తే తెలంగాణ ప్రచురించింది. పలువురు ఉపాధ్యాయ సంఘాల నేతల అభిప్రాయాలను ఆయా కథనంలో వివరించింది. దీంతో హడలెత్తిపోయిన సర్కారు ఆగమేఘాల మీద ఈ హాజరు విధానాన్ని నిలిపివేయాలని మౌఖిక ఆదేశాలిచ్చింది.

మాడల్ స్కూల్స్‌లో ఇంటర్ ప్రవేశాలు

హైదరాబాద్, మే 10 (నమస్తే తెలంగాణ):2024-25 విద్యాసంవత్సరానికి తెలంగాణ మాడల్ స్కూళ్లలో ఇంటర్ ప్రవేశాలకు ఈ నెల 31 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకో వాలని సొసైటీ అడిషనల్ డైరెక్టర్ ఎస్ శ్రీనివాసాచారి తెలిపారు. వివరాలకు www. tsmodelschools.com వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

నేటితో ముగియనున్న ఎప్‌సెట్

హైదరాబాద్, మే 10 (నమస్తే తెలంగాణ): టీఎస్ ఎప్‌సెట్ (ఇంజినీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్) పరీక్షలు శనివారం ముగియనున్నాయి. శుక్రవారం ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో కలిపి 94శాతం ఇంజినీరింగ్ విభాగం విద్యార్థులు హాజరైనట్టు ఎప్‌సెట్ కన్వీనర్ బీ డీన్‌కుమార్, కో కన్వీనర్ కే విజయ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. ఎప్‌సెట్ ఇంజినీరింగ్ ప్రాథమిక కీ, రెస్పాన్స్‌షీట్లు, మాస్టర్ ప్రశ్నపత్రం 12న విడుదల చేస్తారు. కీపై అభ్యంతరాలను 14న ఉదయం 10 గంటల్లోపు తెలియజేయాలి. ఆ తర్వాత ఫలితాలిస్తారు.

టీఎస్ఆర్జేసీ సెట్ ఫలితాల విడుదల

హైదరాబాద్, మే 10 (నమస్తే తెలంగాణ): తెలంగాణ గురుకుల జూనియర్ కాలేజీల్లో ఈ ఏడాది ఇంటర్ ఫస్టియర్‌లో ప్రవేశాలకు నిర్వహించిన టీఎస్ఆర్జేసీ సెట్ ఫలితాలు విడుదలయ్యాయి. మార్కులను http://tsrjdc. cgg.gov.in ద్వారా తెలుసుకోవచ్చు.

గ్రూప్స్ పరీక్షలన్నీ నవంబర్‌లో పెట్టాలి

వారం వ్యవధిలో నిర్వహిస్తే అభ్యర్థులందరికీ న్యాయం

సీఎం రేవంత్‌రెడ్డికి ఓయూ విద్యార్థుల బహిరంగ లేఖ

ఉస్మానియా యూనివర్సిటీ, మే 10: ఒకే విధమైన సిలబస్, పరీక్షా విధానం ఉన్న గ్రూప్ 2, గ్రూప్ 3 పరీక్షలను నవంబర్‌లో ఒక వారం వ్యవధిలో నిర్వహిస్తే నిరుద్యోగ అభ్యర్థులందరికీ న్యాయం జరుగుతుందని ఓయూ విద్యార్థులు, తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగ గ్రూప్–2, డీఎస్సీ అభ్యర్థులు అభిప్రాయపడ్డారు. ఈ మేరకు శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. గ్రూప్ 2 పరీక్షలు ఆగస్టు 7, 8 తేదీల్లో, టెట్ పరీక్షలు మే 20 నుంచి జూన్ 3 వరకు, గ్రూప్–1 ప్రిలిమ్స్ జూన్ 9న, మెయిన్స్ అక్టోబర్ 21 నుంచి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ జూన్ 24న, డీఏవో జూన్ 30న, డీఎస్సీ పరీక్షలు జూలై 17 నుంచి 31 వరకు, గ్రూప్ 3 పరీక్షలు నవంబర్ 17, 18 తేదీల్లో ఉన్నాయని గుర్తు చేశారు. పై అన్ని పరీక్షలకు అర్హులైన తాము ఈ తేదీల కారణంగా సరైన రీతిలో చదువుకోవడానికి అనువుగా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే విధమైన సిలబస్ ఉన్న గ్రూప్ 2, గ్రూప్ 3 పరీక్షల మధ్య చాలా వ్యత్యాసం ఉన్నదని వాపోయారు. ఈ వ్యవధిలోనే గ్రూప్ 1 మెయిన్స్, డీఎస్సీ పరీక్షలు ఉన్నాయని పేర్కొన్నారు. అత్యధిక నిరుద్యోగులు గ్రూప్ 2, డీఎస్సీ పరీక్షలకే పోటీపడతారని చెప్పారు. కనుక నిరుద్యోగల పట్ల మానవతా దృక్పథంతో ఆలోచించి గ్రూప్ 2, గ్రూప్ 3 పరీక్షా తేదీలను మార్చి తమకు న్యాయం చేయాలని కోరారు.

ఆర్ సిద్ధార్థ

ఎం విష్ణువర్ధన్

జీ వినయ్‌కుమార్

వీ అభిలాశ్

జే నర్సింహులు

ఎన్‌డీఏ పరీక్షలో సైనిక్‌స్కూల్ విద్యార్థుల ప్రతిభ

హైదరాబాద్, మే10 (నమస్తే తెలంగాణ): నేషనల్ డిఫెన్స్ అకాడమీ (ఎన్డీఏ), నావల్ అకాడమీ (ఎన్ఏ)లో ఉద్యోగాల భర్తీకి యూపీఎస్సీ ఇటీవల నిర్వహించిన రాత పరీక్షలో కరీంనగర్ జిల్లా రుక్మాపూర్ సైనిక్ గురుకుల పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఆ తర్వాత ఐదు దశల్లో నిర్వహించే కఠినతరమైన ఎస్ఎస్‌బీ (సర్వీస్ సెలక్షన్ బోర్డు) ఇంటర్వ్యూకు ఎంపికయ్యారు. ఎంపికైన సైనిక్ పాఠశాల విద్యార్థులు వీ అభిలాశ్, ఆర్ సిద్ధార్థ, జీ వినయ్‌కుమార్, జే నర్సింహులు, ఎం విష్ణువర్ధన్‌ను తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థల సెక్రటరీ సీతాలక్ష్మి, స్కూల్ డైరెక్టర్ కేసీ రావు, ప్రిన్సిపాల్ సీహెచ్ లచ్చయ్య, ఓఎస్డీ పీఎస్ శర్మ శుభాకాంక్షలు తెలిపారు. ఇంటర్వ్యూలోనూ సత్తా చాటాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేందుకు ఎంతగానో కృషి చేసిన ఉపాధ్యాయులను కూడా అభినందించారు.

BLOCKBUSTER నేడే చూడండి

సంధ్య 70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

MYTHRI THEATRES జగదాంబ 70 - ఘట్‌కేసర్ 11.15,2.30,6.15,9.30
First Air Conditioned Theatre with Dolby Atmos in Hyderabad (Single Screen)
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PVR ఆర్.కె - బంజారాహిల్స్ 1.45,7.35,11.00PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.10,2.05,8.05,11.00
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.00,1.55,7.45,10.40
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 11.20,2.15,5.10,8.05,11.00
PVR గలేరియా - పంజాగుట్ట 11.00,1.55,7.45,10.40
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 10.35,2.00,7.50,10.45
PVR పివిఆర్ - మూసారంబాగ్ 10.50,1.45,7.35,10.30
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 11.10,7.55,10.50PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 11.10,2.05,8.05,11.00
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 11.10,2.05,7.55,10.50
PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్ 12.45,3.40,6.35,9.30
Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి 11.00,1.50,7.30,10.20
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి 11.00,5.10,8.00,10.50
Cinépolis డి.ఎస్.ఎల్. - ఉప్పల్ 11.30,5.10,8.00,10.50
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 12.00,2.50,8.30,11.20
Cinépolis సుధ ఎ/సి - శాలిబండ 12.00,5.10,8.10,10.55
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 11.10,2.00,7.30,10.30
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 11.00,1.55,4.50,7.40,10.40
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 10.30,1.20,7.15,10.10
INOX సత్వనెక్లెస్ మాల్స్ - కవాడిగూడ 10.40,1.30,7.35,10.30
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ 11.20,4.50,7.45,10.40
మిరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 11.10,5.00,10.40PM
మిరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 11.20,2.10,7.50,10.40
మిరజ్ సినిమాస్ - చందానగర్ 11.20,2.10,7.50,10.40
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.10,4.50,7.50,10.40
లక్ష్మీనరసింహ - మియాపూర్ 11.10,4.50,7.50,10.40
AMR ఎఎంఆర్ - మౌలాలి 10.15,1.15,4.15,7.15,10.15
AMB ఎఎంబి - గచ్చిబౌలి 10.50,4.25,7.45,10.45
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ 11.30,4.40,10.00PM
MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్ 1.30,7.30PM
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 11.30,5.00,8.00,10.00
ఎఎఎ - అమీర్‌పేట్ 10.55,4.25,7.35,10.15
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.35,1.30,7.25,10.20
TIVOLI టివోలి - సికింద్రాబాద్ 11.15,4.50,7.40,10.30
విజయలక్ష్మీ - ఎల్‌బినగర్ 2.00,7.45PM
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 10.50,7.30,10.35PM
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.15PM
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.45,7.40,10.45PM
ASIAN రాధిక - కాప్రా 1.30,10.35PM
PRASADS ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 10.35,3.15,8.35,11.05
జెపి ఎ/సి - చందానగర్ 10.40,4.30,7.20,10.35
ASIAN షా - చింతల్ 9.30PM
ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి 10.40,4.30,10.35PM
లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
ASIAN cine సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.45,1.35,7.30,10.40
GPR జిపిఆర్ - కూకట్‌పల్లి 10.45,4.45,7.45,10.45

భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి 2.45,9.45
ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
రామకృష్ణ 70 - అబిడ్స్ 11.15,2.15,6.00,9.15
కుమార్ - కాచిగూడ 11.30,2.30,6.30,9.30
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30
శ్రీసాయిరామ్ - మల్కాజ్‌గిరి 2.30,9.45
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15
శ్రీరమణ 70 - అంబర్‌పేట్ 2.00,9.00
SVC శివశక్తి - కాప్రా 11.30,2.30,6.30,9.30
SVC సంగీత ఎ/సి - ఆర్.సి.పురం 2.30,9.30
SVC శ్రీలక్ష్మీ ఎ/సి - కర్మన్‌ఘాట్ 2.30,9.30
తాక్బూరి - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00
సాయిరంగ ఎ/సి - మియాపూర్ 2.00,9.00
సుష్మ ఎ/సి - వనస్థలిపురం 2.15,9.15
VLS శ్రీదేవి - చిలకలగూడ 2.30,9.15
సూపర్ ఎ/సి - బాలాపూర్ 2.25,9.15
నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 2.30,9.30
రంగ - జీడిమెట్ల 11.15,2.15,6.15,9.15
గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 2.15,9.00
ముక్తా ఎ2 సెన్సేషన్ - ఖైరతాబాద్ 2.30,9.30
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,6.15
ఏషియన్ స్వప్న - కాటేదాన్ 2.00,9.00

వరంగల్ జిల్లా: రాధిక 70 ఎ/సి - వరంగల్, ఏషియన్ జెమిని - వరంగల్, పివిఆర్ యస్2 - వరంగల్, అమృత ఎ/సి - హన్మకొండ, ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ, భవాని 70 ఎ/సి - కాజీపేట్, MYTHRI లక్ష్మీ - మహబూబాబాద్, స్వర్ణ కళామందిర్ ఎ/సి - జనగాం, ఏషియన్ రామకృష్ణ - తొర్రూర్, కాకతీయ 70 ఎ/సి - పరకాల, శాంతి 70 ఎ/సి - మరిపెడ, జయశ్రీ 70 ఎ/సి - నర్సంపేట్
ఖమ్మం జిల్లా: శ్రీతిరుమల 70 ఎ/సి - ఖమ్మం, SVC పూర్ణ ఎ/సి - కొత్తగూడెం, ఎఎంఆర్ విజయభాస్కర్ - భద్రాచలం, సాయి బాలాజీ ఎ/సి - సత్తుపల్లి, లక్ష్మీశ్రీనివాస ఎ/సి - మధిర, సత్యభాస్కర్ ఎ/సి - మణుగూర్, కళాంజలి 70 ఎ/సి - ఇల్లందు, లక్ష్మీశ్రీనివాస - అశ్వారావుపేట, వాసవి 70 ఎ/సి - వైరా
కరీంనగర్ జిల్లా: వెంకటేశ్వర ఎ/సి - కరీంనగర్, SVC ప్రతిమా - కరీంనగర్, ముక్తాఎ2 ఎ/సి - కరీంనగర్, మ్యాంఅశోక ఎ/సి - గోదావరిఖని, శ్రీనివాస 70 ఎ/సి - జగిత్యాల, ఏషియన్ సాయికృష్ణ - మెట్‌పల్లి, సంగీత 70 ఎ/సి - పెద్దపల్లి, కిన్నెర 70 ఎంఎం ఎ/సి - కోరుట్ల, ఐకెఎం 70 ఎ/సి - హుస్నాబాద్
నిజామాబాద్ జిల్లా: SVC విజయ - నిజామాబాద్, పివిఆర్ వేణు ఎ/సి - నిజామాబాద్, గీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్, MYTHRI వెంకటేశ్వర ఎ/సి - బాన్సువాడ, ఏషియన్‌ప్రియా డీలక్స్ - కామారెడ్డి
పివిఆర్ సినిమాస్ - ఆర్మూర్
మహబూబ్‌నగర్ జిల్లా: శ్రీ కృష్ణ ఎ/సి - మహబూబ్‌నగర్, ఎవిడి వెంకటాద్రి - మహబూబ్‌నగర్, సాయిబాబా ఎ/సి - షాద్‌నగర్, SVC సినిమాస్ ఎ/సి - గద్వాల్, వెంకటేశ్వర ఎ/సి - వనపర్తి, MYTHRI పార్థసారథి - కల్వకుర్తి, రవి 70 ఎ/సి - నాగర్‌కర్నూల్, వెంకటేశ్వర ఎ/సి - ఆమన్‌గల్, శ్రీనివాస 70 ఎ/సి - జడ్చర్ల, శ్రీదేవి 70 ఎ/సి - కొత్తకోట, వినయాంబ ఎ/సి - ముక్తిపాడు
నల్గొండ జిల్లా: పివిఎస్ సినీమ్యాక్స్ - నల్గొండ, ఏషియన్ రాఘవ - మిర్యాలగూడ, విట్రోస్ మల్టీప్లెక్స్ - మిర్యాలగూడ, వెంకటేశ్వర 70 ఎ/సి - కోదాడ, విష్ణురామ్ 70 ఎ/సి - కోదాడ, ఏషియన్ తిరుమల - సూర్యాపేట, వెంకటేశ్వర ఎ/సి - నకిరేకల్, అంజిరెడ్డి ఎ/సి - చౌటుప్పల్, లక్ష్మీ ఎ/సి - యాదగిరిగుట్ట, శ్రీనివాస ఎ/సి - హుజూర్‌నగర్
ఆదిలాబాద్ జిల్లా: ఏషియన్ నటరాజ్ - ఆదిలాబాద్, వెంకటేశ్వర ఎ/సి - మంచిర్యాల, తిరుమల 70 ఎ/సి - నిర్మల్, SVC జెమిని - మంచిర్యాల, వెంకటరమణ - సిర్పూర్‌కాగజ్‌నగర్, కమల 70 ఎ/సి - బైంసా, మహానంద ఎ/సి - లక్సెట్టిపేట్
మెదక్ జిల్లా: ఏషియన్ సాయిదత్త 70 - మెదక్, నటరాజ్ ఎ/సి - సంగారెడ్డి, ఏషియన్ మహేశ్వరి - జహీరాబాద్, వెంకటేశ్వర 70 ఎ/సి - సిద్దిపేట్, మహేశ్వరి ఎ/సి - సదాశివపేట్, తిరుమల 70 ఎ/సి - గజ్వేల్
రంగారెడ్డి జిల్లా: SVC తిరుమల - తాండూర్, ఏషియన్ శైలజ - వికారాబాద్, వెంకటేశ్వర ఎ/సి - చేవెళ్ళ
రాయచూర్: పూర్ణిమ ఎ/సి - రాయచూర్, మీరజ్ ఎ/సి - రాయచూర్, చంద్రహాస్ ఎ/సి - గంగావతి, శరణబసవేశ్వర - సింధనూర్
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

PVR ఆర్.కె ఎ/సి - బంజారాహిల్స్ 5.00PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 5.00PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.50PM
PVR నెక్సస్ మాల్ ఎ/సి - కూకట్‌పల్లి 2.00PM
PVR గలేరియా ఎ/సి - పంజాగుట్ట 10.50PM
PVR పివిఆర్ ఎ/సి - ఎర్రమంజిల్ 10.25PM
PVR పివిఆర్ ఎ/సి - మూసారంబాగ్ 10.55PM
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 5.00PM
PVR ఐకాన్ ఎ/సి - హైటెక్ సిటీ 5.00PM
PVR యస్2 ఎ/సి - మల్లాపూర్ 7.15PM
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 11.00PM
Cinépolis లులు మాల్ ఎ/సి - కూకట్‌పల్లి 5.10PM
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి 4.55PM
Cinépolis డి.ఎస్.ఎల్. - ఉప్పల్ 10.15PM
Cinépolis మంత్రామాల్ ఎ/సి - అత్తాపూర్ 5.20PM
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 7.25PM
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 10.40PM
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 1.40PM
INOX సత్వనెక్లెస్ మాల్స్ - కవాడిగూడ 4.50PM
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ 4.50PM
మిరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 10.30PM
మిరజ్ సినిమాస్ - చందానగర్ 10.30PM
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 4.40PM
లక్ష్మీనరసింహ - మియాపూర్ 4.30PM
AMR ఎఎంఆర్ ఎ/సి - మౌలాలి 10.45PM
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 4.30PM
AMB ఎఎంబి - గచ్చిబౌలి 4.35,7.30PM
ASIAN సినీ స్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 4.40PM
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 4.30PM
PRASADS ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 2.50PM
జెపి ఎ/సి - చందానగర్ 7.35PM
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్ 2.45PM
ఎం.జె.ఆర్ ఎ/సి - నారపల్లి 1.30PM
సినీమార్ట్ ఎ/సి - ఆర్.సి.పురం 1.45PM
విజయలక్ష్మీ ఎ/సి - కొత్తపేట్ 11.00AM
పివిఆర్ యస్2 ఎ/సి - వరంగల్
పివిఆర్ వేణు ఎ/సి - నిజామాబాద్
పివిఆర్ జీవన్ రెడ్డి ఎ/సి - ఆర్మూర్
రుక్మిణి 70 ఎంఎం ఎ/సి - సంగారెడ్డి
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

శాంతి 70 ఎంఎం ఎ/సి - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00

PRASADS ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 2.25,5.30PM
లక్ష్మీకళ - మూసాపేట్ 9.35PM
ASIAN సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.25,10.30PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.30PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 1.35PM
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 10.45PM
PVR గలేరియా - పంజాగుట్ట 1.55PM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 1.30PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 1.50PM
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 1.25PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 4.30PM
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 4.20PM
PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్ 3.10PM
Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి 2.45PM
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి 2.10PM
Cinépolis డి.ఎస్.ఎల్ - ఉప్పల్ 5.00PM
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 7.45PM
మిరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 4.00PM
మిరజ్ సినిమాస్ - చందానగర్ 4.00PM
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 1.50PM
లక్ష్మీనరసింహ - మియాపూర్ 1.50PM
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 4.15PM
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 11.20,7.40PM
INOX సత్వనెక్లెస్ మాల్స్ - కవాడిగూడ 4.30PM
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ 4.40PM
AMB ఎఎంబి - గచ్చిబౌలి 1.40,10.40PM
ఎఎఎ - అమీర్‌పేట్ 1.40,10.30PM
AMR ఎఎంఆర్ - మౌలాలి 7.00PM
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ 9.30PM
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 7.30PM
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 4.30PM
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 1.30PM
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 4.25PM
ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా 10.25PM
జెపి - చందానగర్ 1.20,7.20PM
ఎం.జె.ఆర్ - నారపల్లి 7.35PM
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.30,6.30
తాక్బూరి - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,6.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15
ఏషియన్ లక్ష్మీకళ - మూసాపేట్ 9.35PM
గణేష్ ఎ/సి - శంషాబాద్ 11.15,6.00
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 9.15PM
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,6.00
GLOBAL CINEMAS LLP

సంధ్య 35 ఎంఎం ఎ/సి - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 6.15,9.15PM
తాక్బూరి ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ 2.15,9.15
ఇంద్రనాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 2.15
PRASADS ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 12.20,8.15PM
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 4.40PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.40PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 4.50PM
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 11.25,10.50PM
PVR గలేరియా - పంజాగుట్ట 4.50PM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 4.55PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 4.40PM
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 4.25PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 1.30PM
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 5.00PM
PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్ 1.45PM
Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి 5.10PM
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి 5.15PM
Cinépolis డి.ఎస్.ఎల్ - ఉప్పల్ 5.10,10.45PM
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 10.30,5.10PM
మిరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 8.10PM
మిరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 5.10PM
మిరజ్ సినిమాస్ - చందానగర్ 2.20PM
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 2.10PM
లక్ష్మీనరసింహ - మియాపూర్ 2.10PM
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 2.00PM
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 2.30,10.40
INOX సత్వనెక్లెస్ మాల్స్ - కవాడిగూడ 11.10,10.40
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ 1.55PM
AMR మౌలాలి 10.30,1.45,7.45,10.45
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ 1.30,7.30
MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్ 4.45PM
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 2.15,10.30PM
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 1.40,7.20PM
TIVOLI టివోలి - సికింద్రాబాద్ 1.50,10.20PM
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 7.35PM
ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా 7.25PM
ASIAN cine సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.30,7.20PM
లక్ష్మీకళ - మూసాపేట్ 11.30,6.30PM
AMB ఎఎంబి - గచ్చిబౌలి 10.55,1.00,7.55PM
ఎఎఎ - అమీర్‌పేట్ 1.40,7.05PM
జెపి ఎ/సి - చందానగర్ 4.25,10.40PM
ఎం.జె.ఆర్ - నారపల్లి 4.40,10.45PM
GPR జిపిఆర్ - కూకట్‌పల్లి 1.45,4.35PM
GLOBAL CINEMAS LLP